ఉత్తమమైనవి కనుక ! నాణ్యత !
నిప్పు పెట్టెలు
మంచి మిమిసుగా "స్టాండర్డ్" మరియు "క్వీన్" బ్రాండు నిప్పుపెట్టెలు చౌక ధరలో దొరకును. కొలది ఏజెన్సీలు మాత్రమే ఖాళీగా వున్నవి. వివరములకు
STANDARD MATCH INDUSTRIES LTD., MYSORE

300066

ఆంధ్రపత్రిక.

ఆరోగ్యమందిరము
నిర్కసుమైదానము
గవర్నరుపేట, బెజవాడ.
ఇప్పటి రోగులనివసించుటకువసతిగలదు. శ్రీ విషగ్రస్త డా॥ అచంట లక్ష్మీపతిగారు మద్రాసునుండివచ్చి జనవరినెల 26 మొదలు 31వ తేదీవరకు బెజవాడలోనుండి రోగులను పరీక్షించి సలహానిచ్చెదరు.
బెజవాడ, 17-1-47. } సర్వాధికారి, ఆరోగ్యమందిరము.

The Andhra Patrika, Madras. } Regd No. 1118. Vol. 33 WEDNESDAY 22nd JANUARY 1947 No. 248 వెల ఒకఅణా { Founder: K. Nageswara Rao.

"నెహ్రూ తీర్మానంపై చర్చను ఇంకా వాయిదావేయడానికి వీల్లేదు"

'నౌకాశాఖోద్యోగుల కష్టనిష్ఠురాలను ప్రభుత్వం నివారణ చేస్తుంది'

గత సంవత్సరపు తిరుగుబాటుపై విచారణ సంఘ నివేదిక : కేంద్రప్రభుత్వ ప్రకటన

• న్యూఢిల్లీ, జనవరి 20: గత సంవత్సరం ఫిబ్రవరి మాసంలో జరిగిన రాయల్ ఇండియన్ నావికోద్యోగుల తిరుగుబాటుపై విచారణ సంఘం అందజేసిన నివేదికను కేంద్రప్రభుత్వం పరిశీలించి కొన్ని నిర్ణయాలను ప్రకటిస్తున్నది. నావికోద్యోగుల కష్టనిష్ఠురాలను ఈ నివేదికలో పొందుపరచడమైనదనీ, వీటిని పరిష్కరించడానికి అన్ని విధాలా ప్రయత్నించవలెనన్నదే కేంద్ర ప్రభుత్వ ఉద్దేశమనీ అధికార ప్రకటన తెలియజేస్తున్నది.

విచారణ సంఘం నివేదికలో చేసిన సిఫార్సులను ప్రభుత్వం సంతృప్తిగా సమీక్షిస్తేనూ, తాము వీటి పరిష్కారానికి తీసుకోదలచిన చర్యలనుకూడా తెలియజేస్తున్నది.

భారత నావికోద్యోగుల తిరుగుబాటు వల్ల ఏర్పడిన గుణపాఠాలు ఇవి అని ప్రభుత్వం తెలుపుకున్నది: (1) ఆఫీసర్లు తమ సౌకర్యంకంటే, తమ క్షేమంకంటే ముందు తమకింద పనిచేసేవారి సౌకర్యాన్ని, క్షేమాన్ని గురించి శ్రద్ధవహించాలి. తమకింద పనిచేసే ఉద్యోగులు ఏవైనా కష్టనష్టాలను చెప్పుకున్నట్లయితే, ఏదో ఒక కారణంచేత్తో వారిని తోసివేయకుండా నివారించడం అవసరం. (2) ఆఫీసర్లకు తగినంత శిక్షణ ఇవ్వకుండానే శాఖను విస్తరింపజేయడం అవివేకంతో కూడుకున్నదని. శాంతి సమయంలో ఈ శాఖ లక్ష్యం యుద్ధసమయంలో తగినంత విస్తరణకు సమాయత్తపడడమే అయివుండాలి.

"ఈ పాఠాలను మనం గుర్తుంచుకున్నట్లయితే, రాయల్ ఇండియన్ నావికాదళ చరిత్రలో ఏర్పడిన ఈ విషాదాధ్యాయం పూర్తిగా నిరుపయోగమైపోయిందని చెప్పడానికి వీలుండదు. రాయల్ ఇండియన్ నావికాదళ శాఖలో పని చేసేవున్న ప్రతి ఉద్యోగీ ఈ పాఠాలను జ్ఞాపకం వుంచుకోవలెనన్నదే కేంద్ర ప్రభుత్వంవారి కోరిక. ప్రస్తుత పరిస్థితులలో గత చరిత్రను గురించి విశేషంగా తలపోయడంవల్ల గాని, యుద్ధ సమయంలో యుద్ధానంతరం ఏర్పడిన అసాధారణ పరిస్థితులలో తప్పిదాలు చేసినవారిపై నేరారోపణ చేసిన దువల్ల గాని ప్రయోజనమేదీ వుండబోదు.

యుద్ధంలో అమోఘమైన సేవచేసినందుకు గర్విస్తున్న, ఉజ్వల భవిష్యత్తుకై ఎదురుచూస్తున్న రాయల్ ఇండియన్ నావికాశాఖ భారత జాతీయేచ్ఛల్లో భాగ్యతకలిగి ప్రవర్తించే ఒక జాతీయ సేవాదళాన్ని నిర్మించుకోవలసి వున్నది. ఇట్టి సేవాదళాన్ని నిర్మించుకోవలెనంటే, ఈ శాఖకు ఆత్మవిశ్వాసబలం వుండడం ముఖ్యమైన విషయం. ఇందుకు ఈ శాఖలో ఆఫీసర్లుగా క్రమేపీ భారతీయులనే నియమించడం అవసరం. నివేదికలో తెలిపిన కష్టనిష్ఠురాలను నివారించడానికి ప్రభుత్వం శక్తివంచనలేక కృషిచేస్తుంది. నౌకాశాఖకూడా తదనుగుణంగా ప్రవర్తిస్తుందనే ప్రభుత్వం విశ్వసిస్తున్నది ఈ శాఖ భవిష్యత్తు భారతదేశమంతటికీ గర్వపాత్రమవుతుంది.

దేశ రాజకీయాలలో స్వీయమైన పాత్రను ఈ శాఖవారు చూపడం మంచిదే; ప్రభుత్వం గీన్ని ప్రోత్సహిస్తుంది. కాని, రాజకీయాలను ఒక సాధనంగా ఉపయోగించి వీరుతమ తమకష్టనిష్ఠురాలను నివారింపజేసుకోవడం అతిప్రమాదభరితమైన విషయం. కాబట్టి ప్రభుత్వం ఇట్టివైఖరిని నిరుత్సాహపరచక గత్యంతరంలేదు. నౌకాశాఖ ఆఫీసర్లలో, నావికులలో ప్రతివ్యక్తీ తనవ్యక్తి గతాభిప్రాయాలను కలిగివుండడానికి ఏవిధమైన ఆక్షేపణా లేదు; కాని, పార్టీ రాజకీయాలలో పాల్గొనడానికి మాత్రం వీల్లేదు. ఈ విషయాన్ని అందరికీ తెలియజేయడమనుకున్నది.

తిరుగుబాటు సంభవించడానికి కారణాలలో అధికభాగం అతి త్వరితగతిని ఈ శాఖను విస్తరింపజేయడమేనని విచారణసంఘమువారు అభిప్రాయపడుతున్నారు. ఈ అభిప్రాయాలతో ప్రభుత్వం ఏకీభవిస్తున్నది. శాంతిసమయంలోనే తగినంతమంది ఆఫీసర్లకు, కాడెట్లకు శిక్షణ ఇవ్వకుండా వుండడం మంచిదని నౌకాశాఖ కార్యాలయం అభిప్రాయపడుతున్నది ఇండియా ప్రభుత్వం ఈ సిఫార్సులన్నిటినీ శ్రద్ధగా పరిశీలిస్తున్నది.

కొన్ని సందర్భాలలో రిక్రూటింగ్ అధికారులు అనుసరించిన పద్ధతులు అసంతృప్తికరంగా వున్నట్లు ప్రభుత్వం అంగీకరిస్తున్నది. అవసరపడు వాద్దాలాలు చేయడం ఈ రిక్రూట్ ద్వారా తప్పిదమేనని కూడా ప్రభుత్వాభిప్రాయం.

యూరోపియన్ ఆఫీసర్ల విషయంలో దేశభావను నీర్పుకోవడం అవసరమనే నియమాన్ని ప్రభుత్వం ఖచ్చితంగా అమలు జరుపబోతున్నది.

ఒక జాతివారిని ఒక విధంగానూ,

(2 వ పేజీ చూడుడు)

రాజ్యాంగపరిషత్తు సమావేశంలో అల్పసంఖ్యాకవర్గ ప్రతినిధుల ప్రకటన

జయకర్ గారి సవరణ ఉపసంహారానికి సభ అనుమతి

న్యూఢిల్లీ, జనవరి 21: రాజ్యాంగపరిషత్తు తిరిగి నేడుదయం సమావేశమైనప్పుడు డా॥ రాజేంద్రప్రసాద్ సారథ్యకమిటీ సభ్యుల పేర్లను ప్రకటించారు. మౌలానా ఆజాద్, సర్దార్ పటేల్, ఉజ్జల్ సింగ్, దుర్గాబాయి, కిరాన్ శంకర్ రాయ్, అనంతశయనం అయ్యంగార్, ప్రేటర్, మున్షీ, పుసాల్ గార్లతో పదకొండుమంది సభ్యులున్నారు. 11 స్థానాలకు ముందు 13 నామినేషన్లు వచ్చినవి. కాని, తరువాత ఇద్దరు ఉపసంహరించుకొన్నారు.

తరువాత నెహ్రూ తీర్మానంపై చర్చ ప్రారంభమైంది. కొంత చర్చ జరిగింతరువాత డాక్టర్ జయకర్ గారు చిన్న ప్రకటన చేసి తమ సవరణను ఉపసంహరించుకొన్నారు. సభ్యులు అందరూ తీర్మానాన్నికమీదట వాయిదా వేయడానికి వీలుగాదనీ, తక్షణం ఆమోదించాలనీ సూచించారు. సభను రేపటికి వాయిదావేస్తూ తీర్మానంపై చర్చ రేపు ముగుస్తుందని, వోటు తీసుకోవడానికి వీలవుతోందని తాము ఆశిస్తున్నానని అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ గారు ప్రకటించారు.

నెహ్రూ తీర్మానంపై చర్చను ఇవాళ మధ్యవర్తిత్వం కోసం గారు ప్రారంభించారు. తీర్మానాన్ని ఇంకా వాయిదా వేయడంవల్ల లీగ్ మరొకతరగతిని ప్రోత్సహించినట్లవుతుందన్నారు. బి. దాస్ గారు మాట్లాడుతూ లీగ్ వారు పరిషత్తులోకి వచ్చి తమకు ఏం కావాలో చెప్పకోవడం సబబుగా ఉంటుందని సూచించారు

రెవరెండ్ డి సౌజా గారు మాట్లాడుతూ తీర్మానానికి ఎవరికి ఎలాంటి ఆక్షేపణ ఉండనవసరం లేదన్నారు. జాతీయైక్యతకు భంగంరాకుండా అందరికీ సాంస్కృతి స్వాతంత్ర్యం ఇవ్వాలన్నారు. నిమ్నజాతుల ప్రతినిధి కరండికర్ మాట్లాడుతూ తూర్పు బెంగాల్‌లో జరిగిన సంఘటనల తరువాత, పాకిస్తాన్‌లో హరిజనులకు తగిన రక్షణ ఉండదనే సంగతి స్పష్టంఅయింది, కేంద్రమే అల్పసంఖ్యాకుల రక్షణ బాధ్యతను వహించాలనీ సూచించారు. ముస్లింలకు ప్రత్యేక రక్షణగా ఆదనపు ప్రాతినిధ్యం ఇవ్వడం జరిగితే అలాంటి పితమ కూడా కావాలన్నారు.

ధూలికర్ గారు మాట్లాడిన తర్వాత భారత క్రైస్తవ ప్రతినిధి డా॥ హెచ్. సి. ముఖర్జీగారు మాట్లాడుతూ దేశంలోని పెద్ద పక్షాలేగాక, అన్ని అల్పసంఖ్యాక వర్గాలూ తీర్మానాన్ని బలపరుస్తున్నవని చెప్పారు.

ఆంగ్లో ఇండియన్ ప్రతినిధి ప్రాటర్ గారు మాట్లాడుతూ తీర్మానాన్ని వెంటనే ఆమోదించాలనీ, ఇంకా వాయిదా వేయడం ఏవిధంగానూ సమర్థనీయంకాదనీ, లీగ్ కలిసివస్తుందేమో అనే ఆశతో క్రిందటి దఫా వాయిదా వేయడం సబబేగాని ఆ ఆశ సఫలంకాలేదు. కనక తిరిగి వాయిదా వేయవలసిన అవసరం

(2వ పేజీ చూడుడు)

ఐ. సి. ఎస్. ఆఫీసర్లకు పరిహారము

ఢిల్లీ సంభాషణల పరిసమాప్తి

న్యూఢిల్లీ, జనవరి 20: "రాజ్యాంగ కారణములకుగాను కాలంగాని కాలములో పనులనుండి తొలగింపబడగల ఐ. సి. ఎస్., ఐ. పి. ఎస్. ఉద్యోగీయులకును, భారత సైన్యాధికారులకును పరిహారమిచ్చు విషయమై భారత సచివాలయ కార్యదర్శి ఆర్థర్ హెండర్సన్ గారు రెండు మూడు వారములనుండి ఢిల్లీలో ఇండియా ప్రభుత్వ హోం, దేశరక్షణ, ఆర్థికశాఖ సభ్యులతో సంభాషణలు జరుపుచుండెను. ఈ సంభాషణలు యిప్పుడు ముగిసినవి. బ్రిటిషు ప్రభుత్వమువారికి నివేదిక సమర్పించుటకు హెండర్సన్ గారు లండన్ తిరిగి వెళ్లుచున్నాడు" అని ఒక ప్రభుత్వ ప్రకటన తెలుపుచున్నది. ఆ. ప్రె.

ప్రాయోపవేశం చేస్తున్న సలాంకన్య పరామర్శ: శిరోంధిలో గాంధీజీ కార్యక్రమం

('ఆంధ్రపత్రిక' విలేఖరి)

శిరోంధి (నవఖాలి) జనవరి 20: శిరోంధి గ్రామము గాంధీజీ చేరగా అంతన్ సలాం అనే ఆమెను చూడబోయినాడు. ఆమెను గాంధీజీ చూచిన దృశ్యము హృదయాన్ని ద్రవింపచేసింది. అంతన్ సలాం నేటికి ఇరవై అయిదురోజులనుంచీ ఉపవాసము చేస్తూఉంది. ఆమె ఒక మంచంమీద పడుకొని ఉంది. గాంధీజీ ఆమె ఉన్న గదిలోకి అతిప్రశాంతముగా నడిచివచ్చినాడు. ఆయన మౌనములో ఉన్నాడు. (నిన్న ఆదివారము మధ్యాహ్నమునుంచి మౌనములో ఉన్నాడు. ఈ రోజు (సోమవారము) మధ్యాహ్నము వరకున్నూ మౌనముతోనే ఉంటాడు.) అంతన్ సలాం పక్కనే గాంధీజీ కూర్చుని అత్యంతవాత్సల్యముతో ఆమె హస్తాలనూ ముఖాన్ని నిమిరినాడు. ఆమె సేవాగ్రామములో గాంధీజీ ఆశ్రమవాసి. ఆయన అహింసాధర్మాన్ని ఆమె అవగతము చేసుకొన్నది. కొద్దిరోజులనుంచి ఆమె స్థితి దారుణముగా ఉంది. ఆమెకుదగ్గూ తీవ్రమయిన తలనొప్పి పట్టుకొంది. కొద్దిగా జ్వరముకూడా వస్తూఉంది.

ఈ ప్రాంతములో దేవతా సంబంధమయిన వ్యక్తిని ఒకదానిని దుండగులు ఎత్తుకొనిపోయినారు. ఆ ఎత్తుకొనిపోయినవారు తిరిగి ఆ వ్యక్తిని తీసుకొనివచ్చి ఇచ్చేటంతవరకున్నూ ఆమె ఉపవాసముచేసుకుంటకల్పించుకొని ఉపవాసము చేస్తూఉంది. ఎత్తుకొనిపోయిన వ్యక్తులలో కొంతమందిని ఇచ్చినారు. మూడోవ్యక్తిని ఇంకా ఇవ్వలేదు. శిరోంధి ముస్లిములు ఆ వ్యక్తిని సంపాదించే విషయములో తాము చేతనయినసాయము అంతా చేయదలచుకొన్నట్లున్నూ, సలాంకన్య ఉపవాసము మానివేసేట్లుచేయవలసిందనీ డాక్టరు ఆమెయొక్క ప్రవర్తితోనూ నమకా పోలీసు సూపరింటెండెంటుతోనూ మాటాడి చెప్పినారు. వీరు ఉభయులున్నూ నిన్నటిదినము ఇక్కడికి వచ్చినారు. వీరందరున్నూ గాంధీజీకి ఈ విషయము చెప్పదలచినారు. గాంధీజీ ఈ రోజు మధ్యాహ్నము మౌనము చాలించగానే శిరోంధీ ముస్లిములు ఆయన దర్శనముచేసి ఈ విషయము చెప్పవలెనని ఆశపడ్డారు. కొద్దిరోజులనుంచి ఆమె స్థితి దారుణముగా ఉంది. ఆమెకుదగ్గూ తీవ్రమయిన తలనొప్పి పట్టుకొంది. కొద్దిగా జ్వరముకూడా వస్తూఉంది.

గాంధీమహాత్ముడు ఈ రోజు ఉదయము అనుకొన్నదానికన్నా పదినిముషాలుముందుగా ఆటక్ వోర గ్రామము నుంచి శిరోంధిగ్రామము బయలుదేరినాడు. మార్గమధ్యములోఉన్న దేవాల, నవాగ్రామ, పరాస్తల అనే మూడు గ్రామాలను చూచినాడు. రేపు ఉదయము ఈ శిరోంధి గ్రామమునుంచి బయలుదేరి కేతురీగ్రామము గాంధీజీ వెళ్లిపోతాడు.

ఈ రోజు ఉదయ శిరోంధి గ్రామము పశ్చిమపుదారిలో ఒక ముస్లిము మాల్వి ఇంటికి పోయినాడు. గాంధీజీ వెంటవస్తూ ఉన్న డాక్టరు సుశీలానాయరున్నూ ఆబా గాంధీయున్నూ గాంధీజీతోపాటు ఆ ముస్లిము మాల్వి ఇంట్లోకిపోయి స్త్రీతో మాట్లాడినారు. ఆమాల్వీకేరు చాంద్‌మియా. ఆయన గాంధీజీని తన ఇంటికి రమ్మని ఆహ్వానించినాడు. పండ్లు పూలు గాంధీజీకి కానుకగా ఇవ్వగా ఆయన ఈవిధముగా ఒక కాగితముమీద వ్రాసి చూపించినాడు. "నన్ను మీ ఇంటికి ఆహ్వానించడమే నాకు పెద్ద కానుక. ఇంకా ఏ యితరమూ అక్కరలేదు"

ఈ చాంద్‌మియా ఇంటివంచి బయలుదేరి అబ్దుల్ లతీఫ్ అనే ఆయన ఇంటికిన్నీ ఫజల్ హుకారీ అనే ఆయన ఇంటికిన్నీ గాంధీజీ వెళ్ళినాడు. ఈ ముగ్గురు ముస్లిముల ఇండ్లున్నూ శిరోంధి గ్రామానికి పశ్చిమదారిలో ఉన్నవి. వీరు ముగ్గురున్నూ గాంధీజీని తమ యిండ్లదగ్గర ఆగి తమ్మ

(2-వ పేజీ చూడుడు)

ఆసియా ప్రజల జాతీయాభిమానం

సరియైన దారిని అనుసరించకపోతే ప్రమాదకరం

కైరో, జనవరి 20: ఆసియా గానియూరపులో జరిగిన పోరాటాలనూ, యుద్ధాలనూ నివారించుకోలేక పోతే బ్రహ్మాండమైన ప్రళయం తప్పదనీ, ఆ ప్రళయంవల్ల పెరుకటి యూరపులు పల్లల ఆటలుమోస్తారే ఉంటవనీ బ్రిటిషు బలపక్ష సహాయ కార్యదర్శి బిర్ ధామస్ ఈరాత్రి ఇక్కడ జరిగిన విందులో ఉపన్యసిస్తు చెప్పారు.

ఆసియాలో కలుగుతూ ఉన్న బ్రహ్మాండమైన వైతన్యానికి విశ్వరాజ్య సమితిలోవున్నవి ఇండియా దక్షిణాఫ్రికా వివాదం ఒక చిన్నసూచికే అని ఈయన అన్నాడు. ప్రపంచ జనాభాలో సగంమంది ఆసియాలో ఉన్నారనీ, అందరూ జాతీయాభిమానంతో ఉత్తేజితులవుతున్నారనీ చెప్పి ఈ వైతన్యం సరియైన మార్గాలను అనుసరిస్తే, ఇందులో భయపడవలసిందేమీ లేదన్నారు.

అరియోల్‌కు వీట్‌నాం అధ్యక్షుని విజ్ఞప్తి

హనాయ్ జనవరి 20 ఫ్రెంచి ప్రభుత్వ అధ్యక్షులుగా ఎన్నికైనందుకు అభినందిస్తూ ఇండోచైనాలో రక్తపాతాన్ని నిలుపుచేయడానికి ప్రయత్నించవలసిందని వీట్‌నాం రిపబ్లిక్ అధ్యక్షుడు డాక్టర్ హోచీమిన్ విన్సెంట్ అరియోల్‌కు ఒక విజ్ఞప్తి చేశారు. ఉభయదేశాలకూ ధన ప్రాణనష్టం నివారణ కాగలందులకు తాను వెంటనే శాంతి ప్రతిపాదనలు చేయదలచినానని కూడా మిస్ ప్రకటించాడు.

కొన్ని రాజ్యాలతో కూడిన ఒక కూటంలో చేరుట తమ విధానం కాదని విమర్శలకు నెహ్రూసమాధానం

న్యూఢిల్లీ, జనవరి 20: ఇండియా ప్రభుత్వ విదేశాంగ వ్యవహారాధ్యక్షుడు పండిత జవహర్‌లాల్ నెహ్రూగారు ఈక్రింది ప్రకటన గావించుచున్నారు:—

"న్యూయార్కులో జాన్ ఫాస్టర్ డ్యూల్స్ గావించినట్లు ప్రకటితమైన ఉపన్యాసమును చదివినప్పుడు నాకు ఆశ్చర్యము, సంతాపము కలిగెను. ఆ ఉపన్యాసములో ఆయన భారత తాత్కాలిక ప్రభుత్వవిధానమును విమర్శించుచున్నాడు. ఆయన ఉపన్యాసము విషయమై ప్రకటితమైనవార్త నిజమని నేను నమ్మజాలకున్నాను. డ్యూల్స్‌గారు సంయుక్త దేశముల జనరల్ అసెంబ్లీసభలో అమెరికాప్రతినిధులలో నొక్కడుగా నుండెను. కనుక ఆతనిమాటలకు చాలా విలువయుండును. తాత్కాలిక ప్రభుత్వమును గూర్చియు, దాని కార్యవిధానమును గూర్చియు ఆయన గావించిన వర్ణన నిజ విషయముల పరిజ్ఞానరాహిత్యమును వెల్లడించుచున్నది. మే మవలంబించుచున్న విధానమును ఆయన అవగాహన చేసికొనలేదని ఆయన ఉపన్యాసము స్పష్టము చేయుచున్నది. అన్నిదేశములతోను, ముఖ్యముగా అమెరికాతోను మిత్రభావముననూ, సహకారభావముననూ మెలంగుట మా విధానమై యున్నది. కొన్నిరాజ్యములతోకూడిన యేదో ఒక వర్గముతో చేరుట మా విధాన మెంతమాత్రమును కాదు. మా విధానము స్వతంత్రమైనదిగా నుండును. మిత్రదేశముల వార్తలు నిర్దేశించిన పద్ధతులపై ఎల్లెడల శాంతిస్వాతంత్ర్యములను పెంపొందించుటపై మా విధాన మాధారపడియుండును. ప్రస్తుత సమయమున యింతకంటె నే నేమియు చెప్పగోరను."

డ్యూల్సుకు శ్రీమతి పండిట్ సతి సమాధానము

'భారతదేశములో సోవియటు కమ్యూనిజమునొక్క ప్రాబల్యము హిందూ తాత్కాలిక ప్రభుత్వముద్వారా వ్యక్తమగుచున్నది' అని జాన్ ఫాస్టర్ డ్యూల్స్ గావించిన ప్రకటన కేవలము భ్రమ ప్రమాదజనితమని శ్రీమతి విజయలక్ష్మి పండిట్ సతి నేడు ప్రకటించెను. మిత్రసంస్థల

(2-వ పేజీ చూడుడు)

బ్రిటిష్ విధానంగురించి స్టాలిన్ ఆందోళన

లండన్, జనవరి 21: బ్రిటిషు ప్రభుత్వ విధానం ఆంగ్లో - సోవియట్ ఒడంబడిక మొదలయిన విషయాల యెడల బ్రిటిషు వైఖరి ఎలా ఉందీ తెలుసుకోవాలని స్టాలిన్ చాలాఆతురతగా ఉన్నాడని ఫీల్డు మార్షల్ మాంట్గమరీ బ్రిటిషు మంత్రులకు తెలియజేసినట్లు "డెయిలీ మెయిల్" పత్రిక ప్రకటించింది. అంచేతనే ఆంగ్లో - సోవియట్ ఒడంబడిక విషయమై ప్రావ్దాపత్రిక విమర్శకు బ్రిటిషు విదేశాంగ కార్యాలయం అంతే వెంటనే సమాధానం ఇచ్చిందని కూడా ఈ పత్రిక రాజకీయ విలేఖరి ప్రకటించాడు. బ్రిటిషు విధానం గురించి తాను కొంత కలవర పడ్డానని స్టాలిన్ ఫీల్డు మార్షల్ మాంట్గమరీకి చెప్పాడన్నాడు నిర్వాదాంశం అని కూడా ఈ విలేఖరి వ్రాశాడు.

ఇండియాప్రభుత్వం చట్టంలోని వాణిజ్యరక్షణ సెక్షన్లుపోతేనే అమెరికా భారతవాణిజ్య ఒడంబడిక

వాషింగ్టన్, జనవరి 20: ఇండియా ప్రభుత్వం 1935 వ సంవత్సరం చట్టంలోని వాణిజ్య రక్షణలకు సంబంధించిన క్లాజులను రద్దు చేయగానే అమెరికా భారతదేశంతోటిస్నేహ, వాణిజ్య, నౌకారవాణా ఒడంబడికలను చేసుకొనడానికి రాయబారాలు ప్రారంభింపగలదని అమెరికా ప్రభుత్వం ఈ రోజు ఒక ప్రకటన చేసింది.

భారత దేశంతో వాణిజ్య సంబంధాలను ఏర్పాటు చేసుకునే విషయంలో అమెరికా ప్రభుత్వవైఖరిని స్పష్టం చేస్తూ ఆర్థిక వ్యవహారాల సహాయ కార్యదర్శి విలియం క్లేటన్ ఇమాన్యుయల్ కెల్లార్‌కు ఒక జాబు వ్రాశాడు.

"ఈ విషయమై అమెరికా ప్రభుత్వం భారత ప్రభుత్వాధికారులతో చాలా దఫాలు సంప్రతింపులు జరిపింది. అమెరికాకు ప్రత్యేక సహకారాలు లిస్తామని హామీ ఇస్తేగాని అమెరికా భారతదేశంతో ఒడంబడిక చేసుకోలేదు" అని క్లేటన్ ఈ లేఖలో తెలియజేశాడు.

బ్రిటన్‌తో భారతదేశం ముందు జరుపుకునే ఒడంబడికపైనా, భారతదేశం పొందే అధికారంపైనా, భారత-అమెరికన్ వాణిజ్య ఒడంబడిక ఎక్కువగా ఆధారపడి ఉంటుందని ఇండియా చట్టంలోని వాణిజ్య రక్షణక్లాజులు ఇతరదేశాలతో ఒడంబడికలు చేసుకోవడానికి ప్రతిబంధకంగా ఉన్నట్లు భారత ప్రభుత్వపు ప్రతినిధులు భావిస్తున్నారని కూడా క్లేటన్ ప్రకటించాడు.

మంచి అల్యూమినం పోతపాత్రలు
మా వద్ద నాణ్యమైన పాలంగిన్నె, డేగిశా, దస్తాగిన్నె, పెన్నగిన్నె, పాలతెప్పేలా, చెంబు, బోడికంచం, చెంచుకంచం, పింగాణీ బేసిన్స్, లగాంశెట్లు, దాకలు మొదలైనవి అన్ని సైజులలోను, తేలిక తూకంలో, మెత్తని సరుకు సీలింగు ధరకు దొరుకును. వర్తకులకు 10% కమీషనుతో జెస్టిసేషన్ డెలివరికి సప్లయిచేయుదుము.
పలయువారు అడ్వాన్సుతో ఆర్డర్లు పంపవలెను.
యూనివర్సల్ ఇండస్ట్రీస్,
తంతి: UNIVERSAL.
శ్రీరమ్మసందు, పో. బా. నెం. 16, రాజమండ్రి.

రైలుచార్జీలో హెచ్చింపులేకుండా మూడవతరగతి ప్రయాణీకులకు అదనపుసౌకర్యం

న్యూఢిల్లీ, జనవరి 20: రైలు చార్జీలో మాత్రం ఏమీ హెచ్చింపు లేకుండా మూడవ తరగతి ప్రయాణీకులకు అదనపు సౌకర్యాలను సమకూర్చడానికి రైల్వే బోర్డు నిశ్చయించింది. ఇందుకు సంబంధించి రైల్వే బడ్జెటులో ప్రత్యేకం కొత్తమొత్తాన్ని కేటాయించారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న రైల్వేలమీద ఈ సంవత్సరం 204 కోట్లు ఆదాయం రాగలదు. అన్ని ఖర్చులూ పోగా సుమారు 2,3 కోట్ల రూపాయల మిగులు తేలగలదని అనుకొంటున్నారు.

అసెంబ్లీ ఉపఎన్నికలు

మదరాసు ఎసెంబ్లీ సభ్యత్వానికి రాజీనామానిచ్చిన పిఠాపురం మహారాజాగారు స్థానే ఉత్తర (1) భూస్వాముల నియోజకవర్గంవారును, చనిపోయిన అద్దులు రత్నఖాగారిస్థానే బళ్లారి మహమ్మదీయ నియోజకవర్గమువారును తమ ప్రతినిధులను ఎన్నుకొనుటకు ప్రభుత్వంవారు యీదినమే తేదీలు నిర్ణయించిరి. నామినేషనులు ఫిబ్రవరి 10 తేదీలోగా, స్క్రూటినీ ఫిబ్రవరి 13 పోలింగు మార్చి 10, లెక్కించుట మార్చి 17 లోగా.

గంటల పంచాంగం

వ్యయ సం॥ పౌష బ॥ అమా॥

1947 సం॥ జనవరి 22 బుధవారం

బు॥అమా॥ ప 2-4ఉపా సా 5-16 వర్జ్యం రా 9-39 ల 11-24 కు.

మాఘమాసము

శు॥ ప్రథమ జనవరి 23 గురువారం

శు॥ ప్రథమ ప 8-53 క్ర రా 7-31 వర్జ్యం రా 11.50 ల 1-34 కు.

ఆంధ్రపత్రిక

వ్యయ సం॥ పౌష బ॥ అమా॥

బుధవారము

భూతనఖా బ్యాంకులు

భారతదేశంలోని యితర రాష్ట్రాలవారందరును మనమద్రాసు రాష్ట్రములోని భూతనఖాబ్యాంకులను విశేషముగా ప్రశంసించుచున్నారనియు, యితర రాష్ట్రాలవారికి వి చక్కని నమోనాలుగా ఉన్నవనియు, మద్రాసురాష్ట్ర కేంద్ర భూతనఖాబ్యాంకుయొక్క 17 వ వార్షికోత్సవ ప్రారంభోపన్యాసములో పారిశ్రామిక శాఖామంత్రియైన వి. వి. గిరిగారుచెప్పిన మాటలు సంతోషకరముగానేయున్నవి. కాని, గిరిగారుఇంకొకవిషయమును కూడ చెప్పిరి. ఇన్ని సంవత్సరముల నుండియు, భూతనఖాబ్యాంకులు మన రాష్ట్రములో వ్యవహరించుచు వ్యవసాయదారులకు తక్కువ వడ్డీలకు అప్పుల నిచ్చుచుండినప్పటికి, ఇటీవల పంట నష్టకుల ధరలు హెచ్చినప్పటికి, కర్షక జన ఋణభారము తగ్గిన సూచన లేవియు కన్పించుటలేదు. భూతనఖాబ్యాంకులు రాకపూర్వము వ్యవసాయదారులకు మొత్తము ఋణభారమెంతయుండెనో యిప్పుడును ఇంచుమించు అంత మొత్తమే లెక్కతేలుచున్నదని చెప్పిరి.

ఈ విషయమును గమనించినయెడల కేవలము భూతనఖాబ్యాంకుల మూలముగా యీ ఋణభారవిముక్తి కలుగజాలదని సిద్ధాంతీకరించవలసిన అగత్య మేర్పడుచున్నది. భూమిని నమ్ముకొని జీవించెడి జనసంఖ్య ఎక్కువగా నున్నది. దేశములో ఇతర పరిశ్రమలను వృద్ధిచేయుట వల్ల జనులకు ఇతర జీవనోపాధులను కలిగించవచ్చును. అందు మూలముగా వ్యవసాయాశ్రితజనసంఖ్యను తగ్గించవలసియున్నది. వ్యవసాయదారుల కిచ్చెడి ఋణములను తిరిగి వసూలు చేసికొనుటలో తాకట్టు ఆస్తిమీద యితర ప్రయివేటు ఆసాములు యిచ్చిన ఋణములు ప్రతిబంధకముగా నుండజాలని నిబంధించెడి చట్టము నొకదానిని శాసించవలెను. అట్టి శాసన మొకటియున్న యెడల లోగడ తనఖా ఋణములున్నవారు యనెడి దరియాప్తులో కాలహరణము జరుగకుండా భూతనఖాబ్యాంకులు ఋణములను త్వరగా మంజూరు చేయుటకు అవకాశ మేర్పడును.

భూతనఖాబ్యాంకులిచ్చెడి ఋణములకు వడ్డీరేటును తగ్గించి నూటికి నాలుకు రూపాయి రేటును మాత్రమే వధించుటకు కేంద్ర భూతనఖా బ్యాంకువారు సమ్మతించుట సంతోషదాయకము.

నెరవేర్చెడివని గిరి గారు తమ హస్తమిచ్చిరి.

రాయలసీమయందు ముఖ్యముగా యీ భూతనఖాబ్యాంకు లేర్పడియుండలేదు. అందువల్ల రాయలసీమ గ్రామములలోని సాధారణ సహకార పరపతి సంఘములద్వారానే గ్రామస్థులు తమకు కావలసిన దీర్ఘవాయిదా ఋణములకై రాష్ట్రీయ కేంద్ర భూతనఖాబ్యాంకునకు తమ అప్పదరఖాస్తులను పంపుకొనుటకు సౌకర్యమును కలుగచేయనలెనని ఇదివరలో గోపాలస్వామి అయ్యంగారు నకమిటీ తమ నివేదికలో సూచించియుండిరి. తుంగభద్రా ప్రాజెక్టువల్లను, తదితర పరిశ్రమాభివృద్ధివల్లను రాయలసీమ ఆర్థికముగా ముందంజ వేయగలదు. కనుక, భూతనఖాబ్యాంకులను ఆ ప్రాంతములో ఇప్పుడే నెలకొల్పి వ్యవసాయదారులకు పెట్టుబడిపెట్టి తోడ్పడ పూనుకొనవలెను. ఆర్థికముగా వెనుకబడియున్న ప్రాంతములకే ఎక్కువ చేయూత నొసంగవలెను.

డాక్టరు బి. వి. నారాయణస్వామినాయుడుగారు మద్రాసు రాష్ట్రములోని గ్రామీణ ఋణభార విమోచన మార్గములను సూచించుచు ఇటీవల తయారు చేసిన నివేదికలో ఒక ముఖ్యమైన విషయమును సిఫార్సు చేసిరి. దీర్ఘవాయిదా ఋణములను భూముల తాకట్టుమీద ఇచ్చుటకు మాత్రము ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన యీ భూతనఖాబ్యాంకులను రద్దుచేసి, ప్రభుత్వమువారు తమ కోఆపరేటివు డిపార్టుమెంటుద్వారా నిర్వహించుచున్న సహకార పరపతి సంఘముల ద్వారానే యీ దీర్ఘవాయిదా ఋణములనుకూడా మంజూరు చేయవచ్చునని సిఫార్సు చేసిరి. గోపాలస్వామి అయ్యంగారు కమిటీ కూడా రాయలసీమ విషయములో ఇంచుమించు ఇటువంటి సిఫార్సునే తమ నివేదికలో సూచించియుండిరి. నారాయణస్వామినాయుడుగారి సలహాను శ్రద్ధగా పరిశీలించవలసియున్నది.

ఉత్పత్తి వినియోగదారుల సహకార సంఘములు రాష్ట్రమంతటను నెలకొల్పబడిన పిమ్మట, సహకారసంఘముల వ్యాప్తి హెచ్చగలదు. గ్రామజీవితమునకు సంబంధించిన వివిధవ్యవహారములు సమష్టి సహకారముతో నిర్వహించుటకు సకలార్థ సహకార సంఘములు ఏర్పడక తప్పదు. ప్రభుత్వ సహకార శాఖవారే భూతనఖాబ్యాంకులను కూడా స్వయముగా నిర్వహింపవలసిన అగత్య మప్పుడేర్పడక తప్పదు.

భూతనఖాబ్యాంకులు వ్యవసాయదారులకిచ్చెడి ఋణములను తిరిగి వసూలు చేసికొనుటలో తాకట్టు ఆస్తిమీద యితర ప్రయివేటు ఆసాములు యిచ్చిన ఋణములు ప్రతిబంధకముగా నుండజాలని నిబంధించెడి చట్టము నొకదానిని శాసించవలెను. అట్టి శాసన మొకటియున్న యెడల లోగడ తనఖా ఋణములున్నవారు యనెడి దరియాప్తులో కాలహరణము జరుగకుండా భూతనఖాబ్యాంకులు ఋణములను త్వరగా మంజూరు చేయుటకు అవకాశ మేర్పడును.

భూతనఖాబ్యాంకులిచ్చెడి ఋణములకు వడ్డీరేటును తగ్గించి నూటికి నాలుకు రూపాయి రేటును మాత్రమే వధించుటకు కేంద్ర భూతనఖా బ్యాంకువారు సమ్మతించుట సంతోషదాయకము.

కేంద్ర ప్రభుత్వ ప్రకటన

(1వ పేజీ తరువాయి)

మరొక జాతివారిని మరొక నిర్బంధానికు మాడవలసివుండుటకు సాధనాలను తొలగించడానికి సాధ్యమైనంత కృషి జరుగుతున్నది. భారతీయ ఆఫీసరులకు కొన్ని నౌకలపై సంపూర్ణాధిపత్యం ఇస్తున్నాము. నౌకలలోనే కొన్ని ప్రముఖ జన్మ నౌద్యోగాలలో సైతం తగిన అనుభవమూ, సీనియారిటీ రాగానే నియమించడమవుతున్నది."

విచారణ సంఘంవారు మొత్తం 600 పేజీల నివేదికను తయారుచేశారు. మిగతా నూనెలతోపాటు ఈకింది వాటినికూడా చేశారు. మొత్తం 74 నౌకలు, నాలుగు హోటెల్లాలు, నాలుగు ప్రముఖ నౌకాశ్రయాలు, పదుగురిరంగంలోనే ఏర్పాటైన ఇంకా 16 నౌకా కార్యాలయాలు ఈ తిరుగుబాటులో పాల్గొన్నవి. తొమ్మిది మంది కళాసులు, ఒక ఆఫీసరు మరణించారు; నల్గురొక్క మంది రేటింగులు, ఇద్దరు బి. ఓ ఆర్‌లు ఒక ఆఫీసరు గాయపడ్డారు.

ఈ తిరుగుబాటు ఇతరులు లేవదీసింది కాదు; ముందుగా పథకం వేసి జరిపింది, కూడా కాదు. ఉద్యోగుల భక్తి విశ్వాసాలను తారుమారు చేయడంలో రాజకీయాలు, రాజకీయప్రభోధము చాలా పనిచేసినవి తిరుగుబాటుకు ఉద్యోగులను సంసిద్ధంచేయడంలోను, తిరుగుబాటు యొక్క బలాలం జరగడానికి, వ్యాపించడానికి కూడా రాజకీయాలుబాగా సహాయపడినవి. ఆజాద్ హింద్ ఫౌజాను అఖండంగా పొగడడం కూడా నౌకా శాఖోద్యోగుల విశ్వాసంచలించడానికి పనిచేసింది. ఈ తిరుగుబాటు రాజకీయ తిరుగుబాటుగా పరిణమించలేదు.

తిరుగుబాటు ప్రారంభించకుండా చేయడానికి నౌకాశాఖాధికారులు తీవ్రమైన చర్య లేవీ తీసుకోలేదు. కమాండర్ కింగ్ ప్రకటన 1946 ఫిబ్రవరి 11 వ తేదీనో, ఆ ప్రాంతానో తెలిసినప్పటికీ బాంబై ఫ్లాగ్ ఆఫీసర్ ఆ సంగతే ఏమీ పట్టించుకోలేదు. ఫిబ్రవరి 17 వ తేదీ రాత్రిగాని, 18 వ తేదీ ఉదయాన గాని డ్యూటీ ఆఫీసర్లు ఆహారం విషయమై వచ్చిన ఫిర్యాదులను గురించి శ్రద్ధ తీసుకోలేదు. కమాండర్ కింగ్ ఒక నిర్ణయానికి రావడంగాని, ఒక పద్ధతిని ఆచరణలో పెట్టడంగాని జరగలేదు. సబ్బుగా వుండి పోయినాడు. ఫ్లాగ్ ఆఫీసరు పరిస్థితిని అవగాహన చేసుకోలేక పోయినాడు. ఫిబ్రవరి 18-వ తేదీ 12 గంటల వరకూ వేచివుండడంతోనే ఇతడికి సరిపోయింది.

చాలామంది చీఫ్ ఆఫీసర్లు, పెట్టిఆఫీసరు అధికారులపేరున పనిచేయడానికి బదులు తటస్థభావాన్ని ప్రదర్శించారు.

ఈ తప్పిదాలు జరగకపోయినట్లయితే, ఆ నాడు ఆమహాపత్తు సంభవించకనే పోయేది; ఇంతనష్టం, రక్తపాతం, సంభవించేవి కావు; ఇంత మిలిటరీ శాఖలలో ఇంతద్వేషం, అసంతృప్తి ప్రబలేవే కావని విచారణ సంఘం అభిప్రాయపడుతున్నది.

నెహ్రూ సమాధానం

(1-వ పేజీ తరువాయి)

భారత రాయబారార్థ జాయకురాలుగా వెళ్లియుండిన శ్రీమతి పండిట్ పత్రికా ప్రతినిధులతో మాచ్చటించుచు యిటువంటి చెప్పెను:—"ద్యూల్స్ యిట్టి ప్రకటన చేసియుండగలదని నేను నమ్మజాలకున్నాను. ద్యూల్స్ ధర్మకర్తృత్వ సంఘములో అమెరికాప్రతినిధిగా నుండెను. ఇప్పుడు పరిపాలన నెరపుచున్న రాజ్యాంగమువారు సమర్పించిన ధర్మకర్తృత్వ ఒడంబడికలను ఉదారమైనవానిగా చేయు ఆ సంఘములో భారతదేశము, సోవియటు రష్యా తీవ్రముగా కృషిచేసియుండెను. ఈ కారణముచేత భారతదేశప్రభుత్వము కమ్యూనిస్టుప్రాబల్యమునకు లొంగైనట్లగుపరించుచున్నదని ఆయన నిర్ణయించుకొనియుండవచ్చును. ఇది కేవలము భ్రమ. భారతదేశము సర్వదా అస్వతంత్ర ప్రజాపక్షము వహించుచుండెను. ధర్మకర్తృత్వ సంఘమైనా భారతదేశమైనా ద్యూల్స్ భావములకంటె ప్రెసిడెంటు రూజువెల్టు స్వకీయ భావమునకు యెక్కువ అనుగుణముగా నున్నది. భారతదేశము కమ్యూనిస్టుపద్ధతినిగాని, మరేపద్ధతినిగాని గుడ్డిగా అనుసరింపదు. తన క్షేమలాభముల కనుగుణమైనట్టియు, ధర్మాధర్మముల విషయమైతిన స్వకీయభావములకు అనుగుణమైనట్టి విధానమును భారతదేశము అవలంబించును ద్యూల్స్‌గారు ఈ విషయమును తెలిసికొనవలెను. హిందువులతోను, మహమ్మదీయులతోను కూడియున్న భారతప్రభుత్వమును 'హిందూ తాత్కాలిక ప్రభుత్వము'గా ఆయన నిర్ణయించుట కేలయు సిద్ధింపకుము"

ఇండియా-అమెరికా సఖ్యతకు భంగము కలిగించును

వాషింగ్టన్, జనవరి 19: 'నెహ్రూ ప్రభుత్వము సోవియటు ప్రాబల్యమునకు లొంగిపోవడమనుట పరిపూర్ణ కల్పితము. ఇండియా అమెరికా సఖ్యతకు భంగము కలిగించును' అని ప్రముఖ పత్రికలు పేర్కొనుచున్నవి. ఇండియా అమెరికా సఖ్యతకు భంగము కలిగించునని ఆగ్రోపణ ప్రభుత్వపక్షపాతులు గల అధికారవర్గముల వారికి అపరిమితమగు సంతాపము కలిగించినదని అమెరికను అధికారులు పేర్కొనుచున్నారు.

నిరాధారములును, అనుచితములును అగు ద్యూల్స్‌మాటలు అమెరికా భారతదేశ సఖ్యతకు భంగము కలిగించునను భయ మేర్పడియున్నదని ఈ వర్గముల వారు చెప్పిరి.

భారతదేశములో రష్యా ప్రాబల్యము హెచ్చుచున్నదని శుక్రవారమునాడు ద్యూల్స్ న్యూయార్కులో చెప్పియుండెను. ఇతడేగాదు. 'భారతదేశములో సోవియటు కమ్యూనిజము తన బలీయమైన పలుకుబడిని శాశ్వతిక హిందూప్రభుత్వముద్వారా చలాయించుచున్నది' అని అలిడు చెప్పెను. భారతదేశములో సోవియటువారి పలుకుబడికి ఆయన యిచ్చినవి సిన ప్రాముఖ్యముకంటె యెక్కువప్రాముఖ్య మొసంగెనని ఈ వర్గములవారు భావించుచున్నారు. ఇంతేగాదు కాంగ్రెసు పరిపాలనము ఆయన 'హిందూప్రభుత్వము' అని కీర్తించినందులకు వారు సంతాపము వెలిబుచ్చుచున్నారు. పైరుతి ఆఫ్రికాను కలుపుకొన్న ద. ఆఫ్రికా ప్రయత్నించినప్పుడు శ్రీ కృష్ణమేనన్ గారును రష్యనులును ద. ఆఫ్రికాకు ప్రతికూలంగా పనిచేసియుండుటల్లను, ద. ఆఫ్రికాలో విచక్షణ జరుగుచున్నదను ఆరోపణ సందర్భమున రష్యావారు శ్రీమతి పండిట్ పతి వాదమును సమర్థించుటవల్లను ద్యూల్స్‌కు యిట్టిభావము లేర్పడెనని అభిప్రాయపడుచున్నారు.

పేరుకూర్గను లేకపోవుటవల్ల భారతదేశ ఆర్థికపరిస్థితిని తొలగించుటకు పండితి నెహ్రూగారు ఉత్తరోత్తరా మాట్లాడగా వింపబడిన సోమలిజమునకు మరలవని ఆశ్చర్యకరసంఖ్యాకులు అనుకొనుచున్నారు. భారత జాతీయాశయములను బ్రిటను నిరాకరించిన ప్పుడే భారతదేశములో కమ్యూనిజము వ్యాపించు భయముండునని సర్వసామాన్యముగా అందరు నమ్ముచున్నారు. లేబర్ ప్రభుత్వము యిటీవల గైకొన్న చర్యల్ల యిట్టి అనుకూలము కన్నన్న మెయినదని పరిశీలకులు భావించుచున్నారు.

ప్రద్దా సమాధానము

మాస్కో, జనవరి 20: సంయుక్తదేశముల జనరల్ ఎసెంబ్లీకి అమెరికా ప్రతినిధిగా వచ్చిన జాన్ ఫాస్టర్ డ్యూల్స్ న్యూయార్కులో గత శనివారము గావించిన ప్రకటనకు సోవియటు కమ్యూనిస్టు పార్టీ పత్రిక ప్రద్దా నేడు సమాధానమొసగుచు డ్యూల్స్ సోవియటు యూనియనుపై మోటుగా దాడిచేసెనని చెప్పుచున్నది.

డ్యూల్స్ తన ఉపన్యాసములో ఇట్లు ప్రకటించి యుండెను: సోవియటు విస్తరణము పనికిరాదని చెప్పుటయే 1946 సం॥లో అమెరికా అవలంభించిన విదేశాంగ విధానము యొక్క రెండు ముఖ్యోద్దేశ్యములలో నొకటియైయుండెను. సోవియటు విస్తరణము పనికి రాదను చెప్పు సామర్థ్యమును మాకు కలదని 1947 సం॥ములో గూర్చిమేము చెప్పుచుండెదము. సోవియట్ నాయకులు డబ్బి ఇండోనీషియా, ఇండో చైనాలలో ఉద్యమమును పురికొల్పుచున్నారు. శాశ్వతిక హిందూ ప్రభుత్వము ద్వారా రష్యా భారతదేశములో మంచి పలుకుబడి కలిగియున్నది" ఈ ఉపన్యాసమును పురస్కరించు కొని పత్రిక యిట్లు వ్యాఖ్యానము గావించెను: డ్యూల్స్ రాజకీయాభిప్రాయములు నెరింగిన వారు అబద్ధములతో కూడిన ఆయనదాడికి ఆశ్చర్యము జెందరలసిన అవసరమేమియు లేదు. సోవియటు యూనియనుపై దాడిగా వించు పట్టు పాతబడిపోవుటచే చప్పనైనట్టియు, దూషణతో కూడుకొన్నట్టి పదములనన్నిని ఆయన ఉపయోగించెను. సామాన్యముగా అందరు చూపవలసిన మర్యాదను విడనాడి ఆయన సోవియటు రష్యాపై ద్వేషము వెడలగ్రక్కి ఉపన్యాసము గావించుటకేమి కారణము? ఆయుధబలములను అందరు తగ్గించవలెనని, నియమించవలెనని జనరల్ ఎసెంబ్లీ ఏకగ్రీవముగా నిర్ణయించుటయే ఆయన ద్వేషము వెడలగ్రక్కి ఉపన్యాసము గావించుటకు ముఖ్యకారణమగుట స్పష్టము. ఇట్టి పరిణామము డ్యూల్స్‌వారి పథకములకును, ఆయన యజ్యారి ప్రతినిధిగా నున్నాడో ఆ సంస్థకు వర్గముల పథకములకును విఘాతము."

ఆరబ్ ప్రతినిధి వర్గానికి పండిట్ నెహ్రూ సందేశం

లండన్, జనవరి 20: అఖిల ఆసియా మహాధిపతి పోజరుకొనుచున్న ఆరబ్ ప్రతినిధివర్గానికి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఈక్రింది సందేశాన్ని పంపించారు.

"లండన్ మహాధిపతి మీకు విజయం చేకూరుగాక. స్వాతంత్ర్యం కొరకు, అవ్యయ విధానాలు [illegible] నివారించడానికి ఆరబ్బు జాతులు జరుపుతున్న పోరాటాన్ని భారతదేశము అతి శ్రద్ధగా గమనిస్తూవుంది. అరబ్బులపట్ల కాంక్ష సద్భావం లేకుండా పాలస్తీనా సమస్య పరిష్కారం కావడం అంటూ ఉండదు. పరాయివారి ప్రమేయంలేకుండా పాలస్తీనా ప్రజలు ఒకసమూహానికి రాగలరని ఆశిస్తున్నాము, నిశ్చయిస్తున్నాము. ఏమైనా, ఏపరిస్థితుల్లో అయినా మా సానుభూతి శుభాకాంక్షలు మీ వైపే ఉన్నవి."

ఆర్థర్ హెండర్సన్ ఇండియా సహాయ కార్యదర్శి మంగళవారం కరాచీవస్తి ఇక్కడ్నుంచి మళ్లీ దుబాయి లండన్ వెళ్లిపోతారని తెలుస్తున్నది. కరాచీలో హెండర్సన్ విలేకరులతో కలుసుకోవచ్చును

శ్రీ జయకర్ సవరణ ఉపసంహారం

(1వ పేజీ తరువాయి)

లేదన్నారు. రాష్ట్రాలకు పూర్తి స్వాతంత్ర్యం, అల్పసంఖ్యాకులకు పూర్తి రక్షణ ఇవ్వాలనీ, ఈ తీర్మానం ఆ రెంటినీ తృప్తి పరుస్తున్నదనీ చెప్పారు.

అప్పుడు డాక్టరు జయకర్‌గారు తన సవరణను ఉపసంహరించడానికి అనుమతి నివ్వవలసిందని కోరుతూ చిన్న ప్రకటన చేశారు. ముస్లిములీగూ, స్వతంత్ర సంస్థానాలూ కలిసి వస్తవేమో అనే ఆశతో తాను తీర్మానాన్ని వాయిదా వేయవలసిందని క్రిందటిసారి కోరాననీ, కాంగ్రెసువారు తన కోరికనుమన్నించడమే గాక, మరొక అడుగుముందుకు పోయి వర్గీకరణవిషయంలో బ్రిటిష్ అమాత్యుల వ్యాఖ్యానాన్ని అంగీకరించిందనీ అయినా ముస్లిం లీగ్ బృందములో పాల్గొనకపోయిందనీ అన్నారు. ఎన్నడు పాల్గొంటుందో అసలు పాల్గొంటుందో లేదో కూడా తెలియకుండా ఉందనీ కనుక తాను తన సవరణను ఉపసంహరించుకో దలచానని జయకర్‌గారు ప్రకటించారు. ఈ సందర్భంలో తాను కొన్ని సూచనలను చేయదలచానని చెప్పారు. పండిట్ గోవిందవల్లభ పంత్‌గారు అల్పాలీలుగాదనీ జయకర్‌గారు కొత్తసూచనలంటూ కొత్తప్రతిపాదనలే చేయవచ్చునని అక్రమ నిరర్థకం అవుతుందనీ ఆక్షేపించారు.

అంతట రాజేంద్ర ప్రసాద్‌గారు సభాభిప్రాయాన్ని తెలుసుకొనగోరగా సభవారు జయకర్‌గారికి సవరణ ఉపసంహరానికి అనుమతి ఇచ్చారు.

సభను రేపటికి వాయిదావేసూ ఆపివేయ్చవుగిసి తీర్మానంపై వోటు తీసుకొనడానికి పిలవుకుందని తాను ఆశిస్తున్నానని అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్‌గారు ప్రకటించారు.

గాంధిజీ కార్యక్రమం

(1వ పేజీ తరువాయి)

చూచిపోవలసిందిగా అడిగిరి. అందుకు గాంధీజీ సమ్మతించి వారి ఇండ్లకు పోయి చూచినాడు.

గాంధీజీ కాలినడకను బయల్దేరిన తరువాత "వందేమాతరం" అనీ "అల్లాహో అక్బర్" అనీ నినాదాలు చేయడానికి ఇదే మొదటిమారు.

మార్గమధ్యములో ఆయన ముందు బయలుదేరిన పాటకులు టాగూరు వ్రాసిన ప్రసిద్ధ కీర్తన "ఎవరూ నిన్ను అనుసరించకపోతే నీ దారిన నీవే ఒంటరిగా పో" అనే దాన్ని పాడసాగినారు. ఆ పాటకులు దారిపొడుగునా ఆ పాటనే పాడినారు.

ఇంకా బాగా మాట్లాడలేక పోయినా తనతో అందరూ బెంగాలీలోనే మాట్లాడవలసిందనీ ఇటీవల చెప్పుకున్నాడు. ఆయన బెంగాలీలో "బరోదేర్ బాంగ్లాక్షర్" అనే పెద్దబాలశిక్ష ఇప్పుడు చదువుకొనుచున్నాడు.

నిన్న ప్రార్థన పరిషత్తులో నాంఛీజీ ఉపన్యాసాంశము (వ్రాసిన కాగితములో ఉన్న దాని సారాంశము.)

"శిరోంధిలో నిరశనవ్రతము పూనిన అంతన్ పలాం కన్యదేహస్థితి ఎవరు అని నన్ను పత్రికలు అనేకమంది ఈ ప్రాంతములో ప్రశ్నించినారు. ఆమె చాలాకాలమునుంచీ సేవాగ్రామాశ్రమములో ఉంటూ ఉంది. ఆమె అచ్ఛమయిన ముస్లిముకన్య, ఆమె ఖురానుమీద ఎప్పుడూ చదువుకుంటూ ఉంటుంది. ఆ పవిత్రగ్రంథము లేకుండా ఎప్పుడూ ఉండలేదు. ప్రతిరోజూ చాలా సేపు ఆమె ఖురాను చదువుతూ ఉంటుంది. ఆమె రంజాన్‌ను ఎన్నడూ మాని ఎరగదు. ఖురానే కాకుండా హిందువుల భగవద్గీతను కూడా ఆమె చదివింది. ఆమె పరమపవిత్రగ్రంథాలు. ఇవ్వాళ హిందూముస్లిము ఐక్యము కోసము ఆమె ప్రాణాలను కోలపోవడానికి సిద్ధము అవుతూ ఉంది. ఆమె తలపెట్టిన హిందూ ముస్లిము ఐక్యము జయప్రదము కావలెనని నేను కాంక్షిస్తున్నాను."

సలాంకన్య ఉపద్రవ స్థితి

డాక్టరు సుశీలనాయరు ప్రకటనము

శిరోంధి (నవఖాలి) జనవరి 20: అంతన్ పలాం కన్యదేహస్థితినిగురించి డాక్టర్, సుశీలనాయరు ఈవిధముగా చెప్పింది

"పలాంకన్య ఉపవాసము చేయడము మొదలుపెట్టి ఈ రోజుకు ఇరవై నాల్గు రోజులు గతించిపోయినవి ఆమె ఉపవాసము మొదలుపెట్టినప్పుడు టెంపరేచరు 104 డిగ్రీలు ఉంది. పన్నెండురోజులు తీవ్రమయిన జ్వరముతోనూ దగ్గుతోనూ బాధపడ్డది. ఇప్పుడు జ్వరము తగ్గిపోయింది. దగ్గు కొద్దిగా ఉంది. కాని ఆమె చాలా బలహీనముగా ఉంది. తగినంత నీరుతాగేశక్తికూడా లేకుండా ఉంది. కిందటి మూడురోజులనుంచి ఆమెస్థితి ఏమిన్నీ బాగాలేదు. ఆమె ఉపద్రవస్థితిలో ఉన్నప్పటికిన్నీ చాలాసంతోషముతో ఉంటూ ఉంది.

ఆమె సమస్తము భగవదర్పణము చేసింది. ఖురాన్, గీతాపఠనముతో ఆమె కాలక్షేపము చేస్తూఉంది."

కమలాపురములో గాంధీజీ మకాము

బదలోక్కట (నవఖాలి), జనవరి 20: ఇప్పటి కార్యక్రమముప్రకారము గాంధీజీ జనవరి 26 వ తేదికి కమలపూరు చేరుతాడు. ఆనాడు భారతదేశము అంతటా స్వాతంత్ర్యదినోత్సవము జరుగుతుంది. ఆ రోజున కమలపురములో జాతీయపతాకను కాంగ్రెసు కార్యాలయమునూద ఎగురవేయడము తప్ప తదితర కార్యక్రమాన్ని అనగా నగరసంకీర్తనము సభలంచేయడము మొదలయినవనలు చేయదలచుకోలేదు.

కలకత్తా అల్లరుల విచారణ

పోలీసు డిప్యూటీకమిషనర్ సాక్ష్యం

కలకత్తా, జనవరి 20: కలకత్తా అల్లరుల విచారణకమిటీ తిరిగి ఈరోజుకూడా డిప్యూటీ పోలీసుకమిషనర్ నార్టన్ జోన్స్‌ని పరీక్షచేసింది. ముస్లింలీగ్ పీడర్ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్తూ సురేంద్ర మైత్రసమాజం కార్యాలయం 16 సాయంత్రమే అన్నాడనీ, ఈపని చేస్తేగాని, ఆపని చేయకపోతేగాని తాను రాజీనామా ఇస్తానని బెదిరించాడని మాత్రమే తాను విన్నానుగాని, ఆవైనం తనకు తెలియదనీ నార్టన్ జోన్స్ సమాధానం చెప్పారు.

సంఘర్షణలు సాగించడమే తమ సంకల్పం అయితే ముస్లింలు అల్పసంఖ్యాకులుగా ఉన్న కలకత్తాలో ప్రారంభిస్తారా అని లీగ్ స్లీపర్ గారు అడిగ్గా, యుద్ధాలను ఎప్పుడూ పెద్దరాజ్యాలే ప్రారంభించవన్నారు.

16 ఆగస్టున మొదట అల్లరి ప్రారంభం కాగానే తగిన చర్య ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించగా ఆయన ఇలా అన్నాడు: వరకు జలియన్‌వాలాబాగ్ అప్పుడు డయ్యర్ ఎక్కడ పోలీసులను ఉపయోగించాడు. అల్లరులు త్వరగా అణగిపోయి, దేశంలోని ఇతరప్రాంతాలకూ ప్రయోజనకరంగా ఉంటుందని తాను అలా చేశానని డయ్యర్ అన్నాడు కాని హంటర్ కమీషన్ వారు ఆ వాదాన్ని అంగీకరించక, పోలీసువారు తటస్థులైనంత తక్కువ బలాన్నే ఉపయోగించాలన్నారు. నేను ఆ మాటనలనే అంగీకరించి ఆ ప్రకారమే నడుచుకొంటున్నాను"

బర్మాలో కమ్యూనిస్టుల ఉద్యమ సన్నాహాలు

రంగూన్, జనవరి 20: "ఎర్రజెండా" కమ్యూనిస్టులు ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడించ నున్నామని బెదిరించియున్నందున బర్మాప్రభుత్వము వారు నేడురంగూన్‌లో ప్రధాన కార్యాలయాలచుట్టూ సాయుధ బ్రిటిషు సైనికులను బర్మా సైనికులను పోలీసువారిని కాపలాపెట్టారు.

బర్మాప్రభుత్వపు సెక్రటేరియట్‌వద్ద పోగైన ఒక జనసమూహాన్ని చెదరగొట్టడానికి, పోలీసులు ఏ. ఆర్. పి. నీటి గొట్టాలు బారుచేసి జనంమీదికి కుంభవృష్టిగా నీళ్లుకురిపించారు.

పోలీసులూ, మిలిటరీవారు ముందుగా జాగర్తపడి నిన్నటినుంచే అనేక రక్షణ చర్యలు అమలుజరిపారు. సెక్రటేరియట్ ఆవరణలో పోలీసులు సైనికులు నయ్యిమందికిపైగా డ్యూటీ మీద ఉన్నారు. ఇవాళ 'ఎర్రజెండా' కార్యాలయంవద్ద ఎర్రజెండా కమ్యూనిస్టుపార్టీ నాయకుడైన థాకిన్ సోతన అనుచరులు కవాతుచేయడం పర్యవేక్షించాడు. థాకిన్ సో రాయిటర్ విలేఖరితో ఇలా అన్నాడు: "ఈ ఉద్యమంలో మేము మరణించడమో లేక జయించడమో తేలిపోవాలి. ఎన్ని గుండెలతో పోలీసులు మామీద తుపాకులు పేల్చగలరో చూస్తాను. దేశమంతటా ప్రజలలో మాకెంత అండఉన్నదీ, తుపాకులుకాల్చిన మరుక్షణమే, వారికి తెలివస్తుంది."

సోమవారంనాడు పోలీసులు తన అనుచరులమీద జరిపిన లాఠీఛార్జికి ప్రతీకారంగా ఈ ప్రదర్శనం జరపబోతున్నామని యూసో అన్నాడు. ఆనాడుజరిగిన లాఠీఛార్జిలో దాదాపు 30 మంది కమ్యూనిస్టులు గాయపడ్డారు.

ప్రభుత్వం తాము తెలిపిన కోరికలకు అంగీకరించే టంతవరకూ కమ్యూనిస్టులు రంగూన్ ప్రాంతంనుంచి ఉపసంహరింపబడరని, యూసో ప్రకటించాడు. కమ్యూనిస్టులు ముఖ్యంగా అడుగుతున్న కోరికలివి: ఒకటి, అరెస్టయి గత వారంరోజుల్నుంచి నిరశనవ్రతం సాగిస్తున్న 22మంది కమ్యూనిస్టులను బేషరతుగా విడుదలచేయడం; రెండు, లాఠీఛార్జీ ఏపరిస్థితులలో చేసిందీ దర్యాప్తు జరిపించి, అందుకు బాధ్యులైనవారిని దండించడం

బర్మాప్రభుత్వ సెక్రటేరియట్‌వద్దనున్న ఒక పోలీసు అధికారి ఇలాఅన్నాడు:- "జనం ఒకవేళ లోపలికి తోసుకురావడానికి ప్రయత్నించినట్లయితే, అది ఏమంత సులభసాధ్యమైన పనికాదని వారికే తెలిపివస్తుంది. మేము అన్నిటికీ సంసిద్ధంగా ఉన్నాము."

అవసరమైతే తుపాకులుకూడా పేల్చుదని మిలిటరీవారికి, పోలీసులకు గట్టిఉత్తరువులు జారీఅయినట్లు ఒకవదంతి బయలుదేరింది.

ఉత్తరాదినఉన్న జిల్లాలనుంచి కమ్యూనిస్టులు రంగూన్‌కు తీర్థప్రజగా దిగుమతి అవుతున్నారు. ఇవాళ సాయంత్రంవరకు కమ్యూనిస్టులు కొంత సైన్యాలు పార్కులోనికి ప్రవేశించి యున్నారు. పార్టీ నాయకులు, అనుసరించవలసిన 'చర్యావిధానం' గురించి సమాలోచనలు జరుపుతున్నారని ఒక కమ్యూనిస్టు ప్రతినిధి అన్నాడు. అదీగాక మూలా భారపు ప్రయాణంచేసి రంగూన్‌కు ఇవాళనే చేరుకున్న కామ్రేడ్లందరికీ కొంత విశ్రాంతి అవసరమనీ, కాబట్టి ప్రదర్శనం రేపటికి వాయిదా వేయవచ్చుననీకూడా అతడు అన్నాడు.

ఒక్క 'ఎర్రజెండా' కమ్యూనిస్టులే కాకుండా, 'ఎర్రబొక్కా' కమ్యూనిస్టులు, మియోచిత్ పక్షం మొదలైన వివిధ రాజకీయపక్షాలుకూడా స్వంతి సేనలను సమీకరించు కుంటున్నవి.

నెల్లూరు విద్యార్థుల నిరాహార దీక్షాయత్నం

నెల్లూరు, జనవరి 21: స్థానిక వెంకటగిరిరాజా కాలేజి విద్యార్థులు క్రిస్మస్ సెలవులకుపూర్వం సమ్మెచేశారు. సెలవుల అనంతరంకూడా, ప్రిన్సిపాలు విద్యార్థులను పరీక్షకుపంపకుండా డిటెయిన్ చేసినందువల్ల సమ్మె కొనసాగించారు. ప్రిన్సిపాలు పంపివేసినకద విద్యార్థులు కాలేజీని కాలక్షేపంలేకుండా మూసివేశారు.

దీనిమీదట కాలపూడి ఆదిశేషారెడ్డిగారు జిల్లా మునసబుకోర్టులో ప్రిన్సిపాలు మీద దావా వేశారు. ప్రిన్సిపాలుగారు కోర్టుకు హాజరుకాలేదు. కాగా కోర్టుమునసబు పి. మోహనరావుగారు నిన్నను ఈ విధంగా ఎక్స్‌పార్టీ మాండేటరీ ఇంజక్షన్ ఇచ్చారు. ప్రిన్సిపాలు జాలేజి తెరవాలి. ఉపాధ్యాయ వర్గాన్నంతనూ రప్పించాలి సమ్మెరోజులకు విద్యార

విదేశవస్తువ్యామోహ నివారణి

జె.డబ్ల్యు.డిపాస్ సైప్రటానిక్

పిల్లల వ్యాధులు నివారించుటలోనూ సుస్థిరబలమొసగి వ్యాధుల నిరోధించుటలోనూ ఆశ్చర్యకర దృఢపరతను ఋజువుచేయుచున్నవి.

వివరాలు మంత్రితో గలవు. డాక్టరు ఐ యస్. ఎస్. ఆర్. ఐ. ఎం. పి. గారి ఫోటోనుగల్గు చూడవలయును. మందులకొరకు ఎక్కడనైనా సీసా రు. 1-8-0. మందులపాములందేగాక అన్నిఅంగళ్లలోనూ అమ్మెదరు.

ఏజెంట్సు: వి. యస్. నారాయణ సన్సు,
హెడ్డాఫీసు - కాకినాడ.

ప్రత్తినూళ్లు

5,00,000 కండెలు — గట్టిదనమునకు, నమ్మకమునకు యెక్కువ పరీక్ష — 80 నెంబరు వరకు.

చేయబడి మధుర మిల్లు నూళ్లు వాటి నాణ్యతవలన శ్రేష్ఠమైనవిగా రుజువు చేయబడినవి.

మధురమిల్లు కంపెనీ లిమిటెడ్.

మధుర, బ్యూటికొరిలా, అంబానముదము

మేనేజింగు ఏజంటులు చేయునవి
నేత, అల్లిక ఫ్యాక్టరీలకు అన్నిరకముల గ్రే యారన్సు.
మేనేజింగు ఏజంటులు చేయునవి

మా ప్రత్యేకతలు:
ఒంటినూలు - జంట నూళ్లు - చీజ్ యారన్సు
పడుగునూలు - కోన్ యారన్సు - కార్డుయారన్సు
కొంబ్డుయారన్సు - వగైరా.

మేనేజింగు ఏజంటులు:
మెసర్సు ఏ. అండ్ ఎఫ్. హార్వే లిమిటెడ్, మధుర.

ప్రస్తుతము నూలు పంపకము కంట్రోలు చేయబడినది. నూలు అవసరములకు మిల్లు లేదా సంస్థానములోని టెక్స్‌టైల్ కంట్రోలు అధికారులకు దరఖాస్తు పెట్టుకొనవలెను.

పసిపిల్లలకు పరమప్రసాదిని
పిల్లల లివరు, ప్లీను వ్యాధులకు
జమ్మివారి
లివర్ క్యూర్
కెమిస్టులందరివద్దను దొరకును.
2 రకముల ఔషధములు-
(1) వ్యాధి ముదరని సాధారణరుగ్మతలకు
(2) ప్రమాదకరమైన లక్షణములు కలిగిన కఠినమైన వ్యాధులకు
జమ్మి వెంకటరమణయ్య & సన్సు హెడ్ ఆఫీసు మైలాపూరు మద్రాసు

డిటెన్షన్ విధానం రద్దయే వరకు సమ్మెచేయు నిశ్చయం

బందరుకాలేజిలో విద్యార్థి సమ్మె

ఆ. రా. విద్యార్థి ఫెడరేషన్ ఆదేశం

బందరు, జనవరి 20: డిటెన్షన్ విధానం రద్దయేవరకూ రాష్ట్రమంతటా సమ్మె చేయాలన్న ఆంధ్ర రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్‌వారి నిర్ణయానుసారం హిందూ కాలేజి విద్యార్థులు నేడు సమ్మె ప్రారంభించారు.

ఈ జిల్లాలోనూ, ఇతరజిల్లాలలోనూ జరిగిన డిటెన్షను వ్యతిరేక ఆందోళనతర్వాత హైస్కూలు హెడ్మాస్టర్లూ, కాలేజీ ప్రిన్సిపాలులూ విద్యార్థులందరు విద్యార్థులను డిటెన్యిన్ చేయకుండాంతో విద్యార్థులు తిరిగి ఆందోళన ప్రారంభించారు. మంత్రులద్దరాయుబాగాలు కూడా నడిపారు. ఇంతకూ ఫలితము కానరానందువల్ల ఫెడరేషన్‌వారు ఈ విధంగా సమ్మె చేయవలసివచ్చెను.

ఈ రోజున ఇక్కడ ప్రారంభమయిన సమ్మెలో విద్యార్థి కాంగ్రెస్‌వారు పాల్గొనడం లేదు. కాని వారు కాలేజీకి రావడం మానివేశారు. ఈ సాయంకాలం ఒక నిర్ణయానికి వస్తారు. సమ్మెచేసినవారు మామూలుగా కాలేజీకి వెళుతున్నప్పటికీ ఎవరు లోపలకు పోవటంలేదు. అడ్డుపడుతూనున్నారు. లెక్చరర్లు కొందరు మాత్రం లోపలికి వెళ్లగలిగారు. మిగతావారు ఏమీ చేయడానికి తోచకపోక రోడ్డుక్కన నిలబడిపోయారు. విద్యార్థులు 75 మందిమాత్రం లోపలికి వెళ్లగలిగారు. కాలేజీ విద్యార్థుల మొత్తంసంఖ్య దాదాపు 1500. కాలేజీ అధికారులు ఈసారి పోలీసు బందోబస్తు పిలిపించలేదు. స్వ వి.

రాయలసీమలో జాతీయ ముస్లిం ప్రబోధం

కర్నూలు, జనవరి 19: రాయలసీమ జిల్లాలలో జాతీయ ముస్లిము ప్రబోధము చేయు నిమిత్తము, ఆంధ్రరాష్ట్ర ముస్లిము లీగ్ కార్యదర్శి అబ్దుల్ సలాంగారూ, రాష్ట్ర కిసాన్ కాంగ్రెసు అధ్యక్షుడు కార్యదర్శి శ్రీ చేగిరెడ్డి బాలిరెడ్డిగారూ, ఈ నెల 12 వ తేదీ నుండి 18 వ తేదీ వరకూ పర్యటనము చేశారు.

జిల్లాజిల్లాలో, మొలగవల్లి, ఆదోని, బళ్లారి ప్రాంతాలలోను కర్నూలు జిల్లాలో ప్రాతికోట, నూనెపల్లిమడుగు, నందికొట్కూరు, పగుమంచాల గ్రామాలలో పర్యటన చేసి, చాలా గ్రామాలలో బహిరంగసభలు జరిపి, స్వాతంత్ర్య పోరాటము-ముస్లింలు, తదితర రైతుసమస్యలపై ఉపన్యాసములు చేశారు.

గ్రామాలలోని, మహమ్మదీయులలో కొంత కదలిక కలిగిందని చెప్పవచ్చును.

జనాబ్ సలాంగారు, ఈనెల 20 బయలుదేరి బెజవాడకు వెళ్లారు.

జమ్మెడ్‌పూర్ ఆంధ్ర యువజన సంఘం

జమ్మెడ్‌పూర్, జనవరి 15: స్థానిక ఆంధ్రయువజన సంఘంవారు గతమాసంలో కవుల శ్రీదానుగారు రచించిన 'లవి' అను తెలుగు నాటకమూ, వాసుదేవు ప్రసాదుగారు రచించిన 'పారిజన్' అను హిందీ నాటకమూ ప్రదర్శించి, నాటిమూలాన వచ్చిన 1001 రూ జమ్మెడ్‌పూర్ కాంగ్రెసు సంస్థకు కార్యక్రమాధికి సమర్పించారు. వీరోత్సవ రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు అబ్దుల్ బారీగారు ఆంధ్రులు హిందీనాటకమును అద్భుతముగా ప్రదర్శించినందుకు చాలా మెచ్చుకొన్నారు.

714 గాలన్ల సారా పట్టుబడుట

ఉదయగిరి, జనవరి 15: కందుకూరు సర్కిల్ ఎక్సైజు ఇన్‌స్పెక్టరు శ్రీ కె. సుభద్రరావు నాయుడుగారు తమ సిబ్బందితోనూ, ఉదయగిరి పోలీసుసిబ్బందితోనూ మొన్న 12-న కడప, కర్నూలు జిల్లాల మధ్యనున్న ప్రాంత పరిధిగల్గిన ఉప్పు కొత్తపల్లి, అంబవరం, యెడుళ్ళపల్లి, చెన్నప్పనాయుడుపల్లి గ్రామాలకు పోయి దొంగసారా తయారుచేస్తున్న 6 బట్టీలనూ 714 గాలనుల తయారవుతున్న సారానూ పట్టుకొన్నారు.

ఆంధ్ర వేదశాస్త్ర ఉత్పత్తివారుల సమావేశం

నంద్యాల, జనవరి 18: ఆంధ్ర వేదశాస్త్ర ఉత్పత్తివారుల సమావేశం నంద్యాలలోనూ బండ్యాల కూరులో ఈనెల 28-న శ్రీ గోగినేని లక్ష్మీనారాయణగారి అధ్యక్షతను జరుగుతుందనీ, గొగ్రపాటి వెంకటసుబ్బయ్యగారు ప్రారంభోపన్యాసం చేస్తారనీ కర్నూలుజిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు జి. రామిరెడ్డిగారు తెలుపుతున్నారు.

బళ్లారిలో గవర్నరు పర్యటనం

హంపిక్షేత్ర సందర్శనం

హోస్పేట, జనవరి 15: మదరాసు గవర్నరు సర్. ఆర్చిబాల్డు నై, లేడీనైగారు వారి పరివారము నిన్న ఉదయం హంపిలోని విజయనగరసామ్రాజ్య శిథిలములను సుమారు 4 గంటలసేపు సందర్శించారు. పురావస్తుశాఖ అసిస్టెంటు సూపర్నెంటు శ్రీనివాసన్‌గారు గవర్నరు దంపతులను నాంపీక్షేత్రంచుట్టూ తీసుకొనిపోయి వారికి శిథిలమైయుండే విజయనగరసామ్రాజ్య వైభవములను వివరించి చెప్పారు. గవర్నరు ప్రభృతులు రాణిజలకములాడేస్థలము, శ్రీకృష్ణదేవరాయ దర్బారు, పట్టాభిషేకమహాల్, విరిబ్బగజశాల, హజారా రామదేవాలయము, విరూపాక్షదేవాలయము విఠలదేవాలయము, ఏకశిల ఉగ్రనరసింహాగ్రహం రాతిరథము మున్నగు పురాతన శిల్పాలనే పుణ్యములను దర్శించారు. విరూపాక్ష దేవాలయం ముఖద్వారమున దేవాలయం మేనేజరు గవర్నరు దంపతులకు స్వాగతి మొసగి ఫల పుష్పాలతో గౌరవించారు.

గవర్నరు దంపతులు హోస్పేట స్టేషనుకు తిరిగివచ్చిన మీదట లేడీనైగారు హోస్పేట గవర్నమెంటు ఆసుపత్రిలో జిల్లా ఫ్రేజరువార్డు ప్రారంభోత్సవం జరిపారు.

ప్రాద్రువహ సీకి వెళ్లేముందు గవర్నరుగారు హోస్పేట సహకార కేంద్ర బ్యాంకి కంఠస్థాపనోత్సవం గావించినారు.

తుంగభద్ర ఆనకట్ట స్థలపరీక్ష

సాయంత్రం గవర్నరు ప్రభృతులు తుంగభద్ర ఆనకట్ట నిర్మింపబడుచున్న స్థలమునకు వెళ్లి అక్కడ జరుగుచున్న పనులను చూచారు. మల్లాపురం అనే అత్తపట్టణము పెరిగియున్న నూతన భవనాలను ఆధునిక యంత్రసహాయ్యంతో ఆనకట్ట పునాదికి రాను జరుగుచున్న నిర్మాణకార్యములు తిలకించారు. ఈ ప్రాజెక్టు పూర్తియైన మీదట మదరాసు హైదరాబాదు ప్రభుత్వాలకు రిజర్వాయరు నుండి సాలుకు 6500 కోట్ల క్యూబిక్ అడుగుల నీరు లభించగలదనియు రిజర్వాయరుకుల మదరాసు రాష్ట్రంలో 75 చదరపుమైళ్ల ప్రదేశము హైదరాబాదు సంస్థాన భాగంలో 57 చదరపుమైళ్ల ప్రదేశం నీరులో మునిగిపోగలదనీ యీ నీరుమూలాన బళ్లారి కర్నూలు జిల్లాలలో 8½ లక్షల ఎకరములు సాగుకాగలవనియు, ప్రాజెక్టుపందు విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి కూడా ఏర్పాటు ఉందనీ మొత్తం వ్యయం 20 కోట్ల రూపాయలనవనీ శ్రీగోవిందరాజ అయ్యంగారు వివరించి చెప్పారు.

తుంగభద్ర ఆనకట్ట స్థలంనుండి తిరిగి వచ్చిన తరువాత రాత్రి 8 గంటలకు గవర్నరు దంపతులు స్పెషలు ట్రేయిలులో మదరాసుకు బయల్దేరి 15 వ తేదీ సాయంత్రం అక్కడికి చేరారు.

అలిపురం జైలులు సందర్శనం

బళ్లారి, జనవరి 14: బళ్లారిలో గవర్నరుగారు యీరోజు క్రికెటు క్రీడారంగము కంఠస్థాపనోత్సవం జరిపిన తరువాత అలిపురం జైలులను సందర్శించారు. మద్యనిషేధ నిబంధనలు అతిక్రమించి నందుకు శిక్షలు పడిన 425 మంది ఖైదీలు యీ జైలులలో యిప్పుడున్నారు. ఖైదీలు యే యే పనులు నిర్వహిస్తారో, వారికెట్టి ఆహారం యివ్వబడుచున్నదో జైలులు సూపరింటెండెంటు గవర్నరుకు వివరించారు. లేడీనైగారు గూడూరు శ్రీమతి లక్ష్మీదేవమ్మ ప్రసూతివార్డుకు పునాదివేసి కర్నూలు బజారు యందలి శిశు సంరక్షణాలయాన్ని దర్శించారు. ప్రసూతివార్డు కట్టడానికి లక్ష్మీదేవమ్మ భర్త శ్రీ జి. తిమ్మప్ప రూ 80000 విరాళమిచ్చి యున్నారు.

సాయంత్రం లేడీనైగారు స్త్రీ క్లబ్బుకు వెళ్లి అక్కడ కొంతసేపు స్వాధీనోద్ప్రదర్శనములను చూచి ఆనందించారు.

హిందూస్తానీ ప్రచారకులకు విజ్ఞప్తి

బెజవాడ, జనవరి 14: పాఠశాలల్లో హిందుస్తానీ ప్రవేశపెట్టుటయనై ప్రభుత్వం చేసిన ఉత్తరువులు చాలామంది ప్రచారకులకు అసంతృప్తి కలిగించినదానిని పురస్కరించుకొని, కాసనభ బడ్జెట్ సమావేశంలోపల ఆ ఉత్తరువులలో మార్పులు చేయించుకొనే నిమిత్తం ప్రభుత్వంవద్దకు రాయబారం పంపనిర్ణయమైనదనీ, ప్రచారకులు తమ అభిప్రాయాలనూ, సాధకబాధకాలనూ ఈ సంఘరులలోగా తమకు లిఖితపూర్వకంగా తెలియచేయాలనీ ఆం. రా. హిం. ప్రచారక మండలి కార్యదర్శి వేమూరి రాధాకృష్ణమూర్తిగారు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఉరవకొండ జగద్గురుగారి మరణం

ఉరవకొండ, జనవరి 17: ఉరవకొండ పెద్ద జగద్గురువుగారు 60-వ ఏటను నేడు పరమపదించారు.

భీమవరంలో
భూతవైద్య చికిత్స
జగత్ ప్రఖ్యాతి గాంచిన
ప్రొఫెసర్ ఎం. ఎ. మజీద్‌ఖాన్
వారిచే భీమవరంలో బండ్లగేటు దగ్గర మూడురోడ్ల మొగలో చర్చి యెదుట శ్రీ గన్నాబత్తుల సూర్యనారాయణగారి మేడపైన నెం. 6 రు గదిలో ప్రతి మంగళవారం, శుక్రవారం భూతవైద్య చికిత్సచేయబడును. సమస్త గ్రహ భూతరోగములు, కర్మరోగములు నివారణకు రక్షా, తాయెత్తు, దండె కడియములు యివ్వబడును.
గ్రహబాధ ఆసుపత్రి,
పోలీసుస్టేషను ఎదుట, నిడదవోలు.

శుభకరం
రత్నపురుషదర్శనం
ఆంధ్రదేశమందుప్రప్రథమార్థ్యమైన అద్భుతమైనది.
ఈశ్వర ఫార్మసీ - కాకినాడ

ఆంధ్ర రహట్
60 అడుగుల లోతువరకు బావులలో నుంచి నీరు తోడును.
బలిష్టమైన కనిమట్లు! హెచ్చు మన్నిక!
చక్కనిపనితనము! ఖర్చులేని నడక!! సరసమైన ధర!!!
జరిబు వ్యవసాయదారులకు నారింజతోటలకును, పసుపుతోటలకును, పొగాకుతోటలకును దొంతలోతు బావులలోనుంచి యైనను సులభముగా నీరుతోడుటకు 'ఆంధ్ర రహట్' మాత్రమే రాలా అనుకూలమైన మిషన్ అయియున్నది. అనాయాసముగాను, నిరపాయముగాను రెండెడ్లుగాని, దున్నపోతులుగాని పని చేయుటవల్ల మూడు మోటల నీరు సులభముగా తోడవచ్చును. రహట్‌ను నడుపుటకు ప్రతిరోజు కిరసనాయిలు లూబ్రికేటింగు ఆయిల్ మొదలగు ఇతరఖర్చులు పిమిన్నికావు. పొడవుగల యావత్తు బిల్డైనస్టీలు యాంగ్లర్సుతోను, పాస్టింగులతోను తయారుచేయబడినవి. కాబట్టిరిపేరుఖర్చులుఅవసరము. ఆంధ్ర రహట్ 4 సైజులలో తయారుచేయబడును. 1½, 2, 3, 4 గాలనుల పొట్కెట్టలు బావిరోదునుబట్టి యియ్యబడును. వాడుగుజతలు యెడ్డులతో కోడు నాడుగుమోటల నీళ్లు రెండు యెడ్డులతోనే వచ్చును.
మాన్యపాక్చరర్సు:
డైమెండు మెషీనరీ మాన్యుఫాక్చరింగు వర్క్సు, బెజవాడ.
ఏజంట్లు: ఆంధ్ర ఇంజనీరింగుకంపెనీ, ఇంజనీర్సు, బెజవాడ.
జి. సుబ్బరాజు, మేనేజరు, వై. ఎం. & సన్సు, పార్కురోడు, బెజవాడ.

Coiffures OF INDIA
ప్రాచీన హైందవకళాసత్యతరిగి నిజస్వరూపమును దాల్చుచున్నది. ప్రాచీన హైందవ రమణుల కేశాలంకరణములు తరిగి నేడు వంగదేశంలో కనబడుచున్నవి.
కాని నేటి కేశాలంకరణములు స్వస్తిక్ పరిమళ తైల సహాయముతో ఎక్కువ ఆకర్షకములుగ చేయబడుచున్నవి. అది, కేశవృద్ధిని, సుకుమారమైన క్రొంగ్రొత్త దనమును, మనోజ్ఞపరిమళమును ప్రసాదించును.
స్వస్తిక్‌వారి నాణ్యమైన యితరవస్తువులు. కాంతి మున్నగు టాయిలెట్ పౌడ్రులు, స్వస్తిక్ షేవింగుస్టిక్, బ్రిలియంటైను, గోవాలిన్ బ్రాండ్ వనస్పతి మున్నగునవి.
ప్రాచీన వంగీయకేశాలంకరణము.
SWASTIK PERFUMED CASTOR OIL
UNMATCHED FOR QUALITY
SWASTIK OIL MILLS LTD., WADALA, BOMBAY.
SOM. 1 BE INDIAN - BUY INDIAN! SHILPI
సేల్సుడిపో, మద్రాసు నెం. 14, జి. స్ట్రీంగరోడ్, లాక్‌స్క్వేర్, మద్రాసు.
సేల్సుడిపో, బెంగుళూరు ఆర్కాట్ శ్రీనివాసాచారివీధి, బెంగుళూరుసిటి.



కాగితం తయారుచేసేవాడు

చెట్లనారను బిజీపీ బావెట్టి చదునుచేస్తే అది పల్చని తావుగా తయారుకాగలదని దానిని గ్రామకుటీరపరిశ్రమకు ఉపయోగించ తప్పనిసరి మొట్టమొదట కనిపెట్టింది ప్రాచీనులైన చైనావారు, ఈజిప్టువారు అని ప్రతీతి. వారే యిది కనిపెట్టకున్నట్లయితే అచ్చుపని కనిపెట్టటం నిరుపయోగమయ్యేది. మానవ విజ్ఞానం యేమాత్రం అభివృద్ధి అయిలేదు కాదు.

ముద్రణాశాలల అవసరాలకుగాను భారతదేశపు కాగితపు పారిశ్రామికులు పేడు గొప్పయంత్రాల నుపయోగిస్తున్నారు. ఇవి కూలీలు తిప్పుండే రోలర్లద్వారా పెద్దరులోగాని, చెట్లలోగాని పీచుపీచుగావుండే గుంజను గ్రహించి ఆరబెట్టి, ఒత్తి, గట్టిపరచి కాగితాన్ని నిముషానికి 500 అడుగుల చొప్పువగాని ఇంకా ఎక్కువగాగాని తయారు చేస్తవి.

విజ్ఞానతృష్ణ భారతదేశానికి అవాదిసిద్ధం వారాటికే పెరుగుతున్న యీ పిపాస క్రమక్రమం పల్లయి అవుతున్న కాగితం ఏమాత్రం కాలవంతగా పుస్తకాలకూ, బాల్య చరిత్రకలకూ గిరాకీ కల్పిస్తున్నది. కాగితపు ఉత్పత్తి ఇంకా పరిణామం పెరిగినా అచ్చుకాగితాన్ని ప్రజలకు అందజేసే సమస్య మిగిలే ఉంటుంది. భారత ప్రజాసమూహంలో 100 కి 80 మంది గ్రామసీమలలో ఉంటున్నారు. మంచిరోడ్లు ఎక్కువ కావటంతో వారికి విజ్ఞానాభివృద్ధి కలిగి క్రమక్రమ అనేక పరిశ్రమలు విస్తరిస్తవి.

పారిశ్రామికాభివృద్ధికి భారతదేశానికి మంచిరోడ్లు అవసరమనే నమ్మకంతో బర్మాషెల్‌వారు ప్రకటించినది.

BURMAH-SHELL OIL STORAGE AND DISTRIBUTING CO. OF INDIA LTD. (INCORPORATED IN ENGLAND)

తలచర్మము

